ప్రజాశక్తి
గురువారం 25 జులై 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వ్యవసాయ మోటార్లకు మీటర్లు!

- ప్రారంభించిన విద్యుత్ శాఖ - 738 కనెక్షన్లకు పూర్తి
- చిలకలూరిపేటకు సామగ్రి - రైతుల వద్ద అంగీకార పత్రాల సేకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించే ప్రక్రియ మొదలైంది. గత ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలైన ప్రక్రియ కృష్ణా జిల్లాలో ఇప్పటికే ప్రయోగాత్మకంగా మైలవరం మండలంలో బిగించారు. పల్నాడు జిల్లాలో మీటర్ల అమరికకు సంబధించిన సామగ్రి ఇప్పటికే చిలకలూరిపేటకు చేరింది. రైతుల నుంచి అంగీకార పత్రాలను తీసుకుంటున్న విద్యుత్ శాఖాధికారులు రైతుల పేరుతో ప్రత్యేక బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో 96901 మీటర్లకు గాను రొంపిచర్ల, శావల్యాపురం, సత్తెనపల్లి మండలాలో 738 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు మీటర్లు బిగించినట్లు అధికారులు చెబుతున్నారు.

మీటర్ల బిగింపును రైతులు తీవ్రంగా వ్యతిరేకించినా గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే పగులగొట్టండి.. అని ప్రకటించారు. అయితే అధికారంలోకి వచ్చాక జిఓ నెం. 22 రద్దు చేయకుండా తాత్సారం చేస్తున్నారని, పైగా మీటర్ల బిగింపును కొనసాగిస్తున్నారని రైతు, కౌలురైతు సంఘాలు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాణ్యమైన విద్యుత్ పంపిణీకి మీటర్ల బిగింపు ద్వారా సాధ్యమని గత ప్రభుత్వం చెప్పినా ఆచరణలో మాత్రం ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెట్టడానికేనని రైతులు, సంఘాలు ఉద్ఘాటిస్తున్నాయి. వంటగ్యాస్ సబ్సిడీని ఎత్తివేతను ఇందుకు ఉదహరిస్తున్నారు. దీనిపై రైతు సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నాయి. దీనిపై రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు స్పందిస్తూ పొలంలో మోటారు గంటసేపు పని చేస్తే సుమారు 5 యూనిట్లు కరెంటు ఖర్చవుతుంది. అంటే రోజులో తొమ్మిది గంటలకు 27 యూనిట్లు. తొలుత కనిష్టంగా వసూలు చేసినా తరువాత ప్రభుత్వం ధర పెంచుకుంటూ పోతుందని చెప్పారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల పాలై, ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో ఇది మరింత భారమవుతుందని చెప్పారు. కేంద్రంలోని బిజెపికి తలొగ్గి గత ప్రభుత్వం పూనుకున్న చర్యలను తాజా ప్రభుత్వమూ కొనసాగించడం సరికాదని, దీనిపై వెనక్కు తగ్గకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

మా భూముల్లోకి ఎవరు రమ్మన్నారు?

కొలతలకు వచ్చిన సిఆర్‌డిఎ అధికారులను నిలదీసిన రైతులు

ప్రజాశక్తి-తాడేపల్లి

సీడ్ యాక్సెస్ రోడ్డు కోసం భూమి హద్దులు నిర్ణయించడానికి సిఆర్‌డిఎ డిప్యూటీ కమిషనర్ ఎం.విశ్వేశ్వరనాయుడు సిబ్బంది బుధవారం అమరావతి కరకట్ట వెంబడి గల రైతుల భూముల్లోకి కొలతలు వేయడానికి వచ్చారు. అప్పటికే పెద్దఎత్తున గుమికూడిన రైతులు కొలతల ప్రకియను అడ్డుకున్నారు. ఉండవల్లి భూముల్లోకి ఎవరు రమన్నారని ప్రశ్నించారు. తమ అంగీకారం లేకుండా తమ భూముల్లోకి ఎలా వస్తారని నిలదీశారు. కనీసం నోటీసులూ ఇవ్వకుండా ఫోన్ సమాచారం ద్వారా కొంతమంది రైతులకు తెలిపి కొలతలకు రావడం ఏమిటని ప్రశ్నించారు. ఉండవల్లి భూములు పూలింగ్‌లో ఇవ్వలేదని రైతులు గుర్తుచేశారు. పూలింగ్‌లో ఇవ్వని భూములను ఎలా తీసుకుంటారని నిలదీయడం.. అధికారుల నుండి సమాధానం రాకపోవడంతో రైతులు మరింత ఆగ్రవేశాలు వ్యక్తం చేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి తమ భూమి ఎంత పోతుందో తెలపాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ సీడ్ యాక్సెస్ రోడ్డులో భూములు కోల్పోయిన రైతులకు రాజధానిలో ఎక్కడ కోరితే అక్కడ 1450 గజాలు ఇస్తామని డిప్యూటీ కమిషనర్ రైతులకు చెప్పారు. దీనికి కూడా రైతులు అంగీకరించలేదు. రైతులకు ఇష్టమైతేనే భూములు తీసుకుంటామని, లేదంటే వేరే ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తామని అధికారులు చెప్పిన వాదనను రైతులు తిరస్కరించారు. కార్యక్రమంలో రైతులు కె.ఈశ్వరరెడ్డి, డి.సాంబశివరావు, ఠాగూర్, అనంతశివరావు, జి.శ్రీనివాసరావు, ఎం.అంజిరెడ్డి, కె.నరేంద్రరెడ్డి, అశ్వినికుమార్, ఎస్.ఆంజనేయులు పాల్గొన్నారు.

గుంటూరులో ఆర్‌జెడికి వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

జిఓ 117ను రద్దు చేయాలి

ఆర్‌జెడికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఆర్‌డిజె బి.లింగేశ్వరరెడ్డిని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం బుధవారం అందచేశారు. జీవో 117 రద్దుచేసి, జిఓ 55 ప్రకారం టీచర్లను కేటాయించాలని, ప్రీప్రైమరీతోపాటు 1-5 తరగతులు ఒకే పాఠశాలగా నడపాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయా లని, హైస్కూల్స్‌లో తెలుగు, ఇంగ్లీషు మీడి యంలు సమాంతరంగా నడపాలని, ఉపాధ్యా యులను బోధనేతర పనుల నుండి మినహా యించాలని, హైస్కూల్స్‌లో బోధనేతర సిబ్బం దిని నియమించాలని, కిలోమీటరు పైబడి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. మునిసిపల్ పాఠశాలలో పోస్ట్‌లు అప్‌గ్రేడ్ చేసి, ప్రమోషన్లు ఇవ్వాలని, బదిలీలు జరపాలని, మునిసిపల్ టీచర్ల పీఎఫ్ సమస్యను పరిష్కారించాలని, ఎయిడెడ్ ఉపాధ్యా యులు, మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయులు తదితర సమస్యలను ఆర్‌జెడికి దృష్టికి తీసుకొచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంత రావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎఎల్ శివపార్వతి, కోశాధికారి ఎమ్‌డి.గయాసుదౌలా, జిల్లా కార్యదర్శి సిహెచ్ ఆదినారాయణ, ఎం.గోవింద్, యు.రాజశేఖర రావు, ఎ.శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రేమ్‌కుమార్, ఎం.కోటిరెడ్డి, కె.ప్రభూజీ, ఎమ్‌డి.షకీలా బేగం, చిన్నయ్య ఉన్నారు. ఇదిలా ఉండగా ఇవే సమస్యలపై చేబ్రోలు ఎంపిడిఓ కె.జ్యోతికి యుటిఎఫ్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మండలఅధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఐ.శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, కె.విజయరాజు, జిల్లా కౌన్సిలర్ ఎల్‌వి రామణారావు పాల్గొన్నారు.

ఈ నెలాఖరుకే సాగర్‌కు నీరు?

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ నుంచి కృష్ణానదికి వరదనీరు భారీగావచ్చి చేరుతోందన్న వార్తలతో ఈ సారి సాగుకు ఢోకా ఉండదన్న ధైర్యంతో రైతులు సాగు పనులను ముమ్మరం చేస్తున్నారు. ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు వరదలతో కృష్ణా నది ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. కృష్ణా బేసిన్‌లో ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశ యాలు ఇప్పటికే నిండు కుండలా మారాయి. అల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువనున్న జూరాల రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు నుండి 1,83,656 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయానికి విడుదల చేస్తుండడంతో ఈ నెలలోనే కృష్ణా జలాలు నాగార్జున సాగర్‌కు చేరుకుంటాయని తెలుస్తోంది.

ఇప్పటికే జూరాల ప్రాజెక్టులో 90 టీఎంసీల పూర్తి స్థాయి నీటిమట్టం ఉండటంతో ఎగువ నుంచి వచ్చే వరద నీటిని వెంటనే శ్రీశైలం డ్యాంకు విడుదల చేస్తున్నారు. దీంతో కొంచం అలస్యమైన శ్రీశైలానికి నీరు వచ్చి చేరుతుంది. బుధవారం నాటికి శ్రీశైలంలో 885 అడుగులకు ప్రస్తుతం 846 వద్ద నీరు నిల్వ వుంది. 215.8070 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 72.0497 టీఎంసీలున్నాయి. ప్రాజెక్టు నిండడానికి ఇంకా 143 టీఎంసీలు అవసరం ఉండగా ఎగువ నుంచి వచ్చే 1,83,657 క్యూసెక్కుల వరద కొనసాగితే

త్వరలో శ్రీశైలం డ్యాం నిండుతు ందని, ఒకవేళ భారీ వర్షాలు పడితే అంతకంటే ముందే నిండుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 కాగా ప్రస్తుతానికి 503.50 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 120 టీఎంసీల నీరు ఉంది. కుడి కాల్వ ద్వారా 5598 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 2818 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 800 క్యూసెక్కులు నీటిని మొత్తం 9216 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎస్ఎస్ఎన్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- జూనియర్లపై సీనియర్ విద్యార్థుల దాడి
- సోషల్ మీడియాలో వైరల్ - నిందితులపై కేసు

వార్త మెయిన్‌లో

పారిశుధ్యంపై గ్రామ స్థాయి నుండి కమిటీలు

- నెల మొదటి రోజే పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలి
- అధికారులతో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పారిశుధ్య నిర్వహణ కోసం మండల/మున్సిపల్ స్థాయి, గ్రామ స్థాయిల్లో పారిశుధ్య కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ నేతృత్వంలోని కమిటీ గ్రామ స్థాయిలో పారిశుధ్య ప్రణాళిక అమలు చేయాన్నారు. పారిశుధ్యం, ఆరోగ్యం, తాగునీటి సరఫరా, ఆధార్ కేంద్రాలపై పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట

▶ 2లో

పారిశుధ్యంపై గ్రామ స్థాయి నుండి కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్‌లోని బుధవారం సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ కోసం జిల్లా స్థాయి, మున్సిపల్ స్థాయి కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పారిశుధ్యం, ఆరోగ్య నిర్వహణపై మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, వైద్యాధికారులను ఎప్పటికప్పుడు సంప్రదించి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని చెప్పారు. శుక్ర, శని, ఆదివారాలు డ్రైడే నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 71 ఆధార్ కేంద్రాల్లో వీలైనంత ఎక్కువ మందికి ఎన్రోల్ మెంట్ సర్వీసులు అందించాలన్నారు. వచ్చే నెల సామాజిక పింఛన్ల పంపిణీ తొలిరోజే వంద శాతం పూర్తి చేయాలని, ముందురోజే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవడం, ఒక్కో ఉద్యోగికి 50-60 మందికే మ్యాపింగ్ చేయాలని, దూర ప్రాంతాల్లోని లబ్ధిదార్లను ముందురోజు నాటికే సొంతూళ్లకు వచ్చేలా చూడాలని చెప్పారు. సమీక్షలో జెడ్పీ సీఈవో వసంత రాయుడు, డీపీవో ఎం.వి.భాస్కర్‌రెడ్డి, డీఎంహెచ్ఒ రవి, సచివాలయాల జిల్లా నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ బాలునాయక్ పాల్గొన్నారు.

గుంటూరులో టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి - గుంటూరు సిటి

రాష్ట్రానికి వైసీపీ చీకటి రోజులు తొలగిపోయి,కూటమి ప్రభుత్వరూపంలో వెలుగు రోజులు వచ్చాయని టిడిపి గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. బుధవారం గుంటూరులో మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ నిర్వహించిన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి చోదక శక్తిలా పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. వైసిపి పాలనలో నిధులు తెప్పించడంలో పూర్తిగా జగన్ విఫలం అయ్యారనిరన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రు.15 వేల కోట్లు బడ్జెట్ లో కేటాయించడం జరిగిందన్నారు. రివర్స్ టెండరింగ్ పేరిట జగన్‌రెడ్డి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమరావతిలో అభివద్ధిని పరుగులు పెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం నుంచి ఆంధ్ర రాష్ట్రానికి అపూర్వమైన సహాయ సహకారాలు లభిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి పరుగులు పెట్టనుందని చెప్పారు.

వరి పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పంట నష్టపోయిన రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు అనుసరించి వరి సాగు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తెనాలి మండలం కొలకలూరు, హాఫ్ పేట, నందివెలుగు, తేలప్రోలు గ్రామాల్లో వెద పద్ధతిలో వేసిన వరి పొలాలను పరిశీలించారు. నీట మునిగిన పంటలకు తీసుకోవల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొలాలకు ఇరువైపులా కాల్వల్లో పేరుకుపోయిన చిన్న చిన్న వ్యర్థపదార్థాలను తొలగించుకోవాలని రైతులకు సూచించారు. వెద పద్ధతిలో సేద్యం చేస్తున్న వరి సాగుకు ప్రస్తుతం కలుపు సమస్య పెద్దగా తలెత్తదన్నారు. 15 నుండి 20 రోజులు గడిచిన తర్వాత ఎరువులను క్రమ పద్ధతిలో చల్లుకోవాలని సూచించారు. విఆర్వోలు ద్వారా కౌలు రైతుల కార్డులు పొందాలని తెలిపారు.

రైతులు శాస్త్రీయ యాజమాన్య పద్ధతిని అనుసరించి వరి సాగు చేయాలని సూచించారు. కాల్వల్లో తూటి కాడ అలాగే ఇతర వ్యర్థాలను తొలగించుటకు ఇరిగేషన్, డ్రైనేజ్ ఎంజిఎన్ఆర్జిఈ అధికారులను కలిసి వారి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో తెనాలి ఎడిఎ ఉషారాణి ఎంఎఓ జి ప్రేమ సాగర్, విఎఎ వంశీ, శివతేజ, మౌనిక, అక్తర్ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

ఎంఇఒ, హెచ్ఎంకు మెమోలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని ఎల్ఈ పాఠశాలను ప్రత్తిపాడు మండల స్పెషల్ ఆఫీసర్ సమగ్ర శిక్ష ఏపీసి విజయలక్ష్మి పరిశీలించారు. తరగతి గదులలో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాల ప్రాంగణం పరిశీలిస్తుండగా మరుగుదొడ్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించి.. పాఠశాల సమయంలో సానిటరీ వర్కర్ లేకపోవడంతో హెచ్ఎం కూడా సరైన సమాధానం తెలపకపోవడంతో ఎంఈఓ, హెచ్ఎం మెమొలిస్తున్నట్లు

తెలిపారు. తొలుత జిల్లా పరిషత్ పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న ఆటల పోటీలను వీక్షించారు. కార్యక్రమాన్ని అసిస్టెంట్ జిసిడిఓ సుజాత, ఎంఈఓలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం..

ప్రజాశక్తి - ప్రత్తిపాడు :

నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలం ముట్లూరులో పునీత శౌరి వారి ఉన్నత పాఠశాలలో 1989-90 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ప్రభుత్వం కల్పించే ఫోర్టి ఫైవ్ రైస్‌తో పాటు బిపిటిలతో కూడిన రైసు, 15 రోజులకు ఒకసారి చికెన్‌తో మంచి ఆహారాన్ని అందించేందుకు ముందుకొచ్చారు. ముట్లూరు గ్రామ చుట్టుపక్కల ఉన్న కోవెలమూడి కారంపూడిపాడు గ్రామాల నుండి వచ్చే విద్యార్థుల రవాణా సౌకర్యం కల్పించేందుకు రవాణా ఖర్చులను భరించుటకు సిద్ధమయ్యారు. ఈ మేరకు రూ.2 లక్షల చెక్‌ను పాఠశాల కరస్పాండెంట్‌కు బుధవారం అందజేశారు. పూర్వ విద్యార్థి జయపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పునీత సగర వారి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతి ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు.

ఎన్ఆర్ఐ కోట గడువు పెంపు

ప్రజాశక్తి - తాడికొండ : అచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యన్.ఆర్.ఐ కోటా క్రింద వివిధ కోర్సులకు ధరఖాస్తు గడువు ఆగస్టు 13 తేదీ వరకు పొడిగించినట్లు రిజిస్ట్రార్ జి.రామచంద్రరావు బుధవారం తెలిపారు. బిఎస్సీ (హాన్స్) అగ్రికల్చర్, బి.టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) బి.ఎస్సి (హాన్స్) కమ్యూనిటీ సైన్స్ (ఎన్ఆర్ఐ) ప్రవేశాల కొరకు ధరఖాస్తు గడువను వచ్చేనెల 13 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల www.angrau.ac.inను సంప్రదించాలన్నారు.

NOTICE

IN THE COURT OF THE PRL. DIST. JUDGE: GUNTUR

T.O.P.No: 1463 / 2022

Between:
Smt.Pachava Subba Rathnam and Others. ....Petitioners
And
M/s.Santhi Housing Plots Owners Welfare Association, Rep.by its Secretary Smt. R. Suhasini & Others. .... Respondent's

To,
R-23: Namburi Jhansi Rani, W/o. Rambabu, R/o. Door No. Flat No.306, Dream House Apartment, 1st line, Rajendra Nagar, Gottipati Kalyana Mandapam Road, Guntur.
R-43: Baver S Keri S/o. Satish N. Keri, R/o.S-3, Balaji Apartment, 3rd Cross, Ashok Nagar, Guntur.
R-56: Bommu Raja Reddy, S/o. Bangaru Reddy,R/o.Peerla panja Center, Atmakuru (Vil),Mangalagiri(Md),Guntur Dist.

పైనెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్స్‌కి నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియజేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన రెస్పాండెంట్స్ **ది.14-08-2024**న **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టువారిఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

గాదంశెట్టి రామకృష్ణ
పిటీషనర్స్ తరపు న్యాయవాది, మంగళగిరి, గుంటూరు. సెల్: 9848504078

దావా సమన్లు

IN THE COURT OF THE HON'BLE III ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1865/ 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,Rep.by it's Chief Manager ....Plaintiff
And
Vinjamuri Adhi Lakshmi..... Defendant
To.
Vinjamuri Adhi Lakshmi,
W/o.Bala Narasimha, R/o.#7-5-854,
3rd line Rajiv Gandhi Nagar,Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 25-09-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-09-2024

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

చేకూరి జ్యోతిర్మయి w/o చేకూరి మురళి డోర్ నెంబర్-6-94, ధరణికోట, అమరావతి మండలం, పల్నాడు జిల్లా. నాయొక్క సర్వే నెంబర్ 77 తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెంబర్ 1993/2009 జిరాక్స్ కోసం అమరావతి పట్టణంలో జిరాక్స్ సెంటర్ వద్ద జిరాక్స్ తీయించుకొని కొంత సమయం ఉండి నేను గుంటూరు వెళ్ళగా అక్కడ జిరాక్స్ కాపీలను మరియు ఒరిజినల్ కాపీలను పరిశీలించగా అవి నా యొక్క సంచిలో కనిపించకపోవడం, తిరిగి వెంటనే అమరావతి వచ్చి చూసుకున్న అవి కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కిగాని, క్రింది ఫోన్ నెంబర్‌కి గానీ తెలియజేయగలరు. సెల్ నెం. **9959628005**

IN THE COURT OF THE IXTH ADDL DISTRICTJUDGE KRISHNA MACHILIPATNAM

M.V.O.P. 50 OF 2022

Between:
మాదిరెడ్డి కృష్ణ ప్రియాంక ...పిటిషనర్
And
ప్రత్తిపాటి బాల కృష్ణ మరియు2 ఇతరులు ..... రెస్పాండెంట్స్

2nd రెస్పాండెంట్ : తాళ్లూరి మరియమ్మ W/o పెద్ద మస్తాన్, హిందూ, వయస్సు 45 సం లు, డో. నెం 1-105,,మెరికపూడి గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా, కారు ఓనరు (గూడ్స్ క్యారేజీ నెం; AP 39W3049

పై నంబరు OPలో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిప్పివేయుచున్నారు. ఇందుమూలముగా శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై నంబరు OP లో వాయిదా ది 30-07-2024 న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం లకు మీరు స్వయముగా గాని మీ వకీలు ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియజేసుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

వాయిదాతేది: 30-07-2024

ఇట్లు
K.Sai Sudarshan,
Advocate,
Machilipatnam.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. NO: 06/2020
IN
O.S NO: 103/1989

SCJ కోర్టు తణుకు

Between: M/s శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ రిజిష్టర్ట్ ఫర్మ్ తణుకు, రిప్రజెంటడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ మద్దుల ప్రభాకర్ రావు ...... D.H.R
V/s
M/s Y.V.S.R బ్రదర్స్ కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, మేదరమెట్ల, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా. రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ **P.** రవీంద్రనాథ్ టాగూర్ మరియు ఇతరులు .... J.D.Rs

నోటీసు

1) M/s Y.V.S.R బ్రదర్స్ కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా. రిప్రజెంటెడ్ బై పరుచూరి రవీంద్రనాథ్ టాగూర్, మేనేజింగ్ పార్టనర్ ప్రస్తుతం పరుచూరి శ్రీకాంత్ S/o రవీంద్రనాథ్ టాగూర్ **(J.D.R.No 1)**
2) చాగర్లమూడి వెంకటేశ్వరరావు, తండ్రి పేరు తెలియదు, C/o లావు వెంకటేశ్వరరావు, డోర్ నెంబరు 5-90-41-6/1,6th లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు - 6, గుంటూరు జిల్లా **(J.D.R No 4)**
3) మోపర్తి వెంకటేశ్వరరావు S/o వెంకటసుబ్బయ్య, తక్కెళ్ళపాడు గ్రామం, గుంటూరు మండలం, గుంటూరు జిల్లా **(J.D.R No 5)**
4) పెద్ది మల్లికార్జునరావు, తండ్రి పేరు తెలియదు, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-6, గుంటూరు జిల్లా **(J.D.R No 6)**
5) పరుచూరి శ్రీకాంత్ S/o లేటు రవీంద్రనాథ్ టాగూర్, ఫ్లాట్ నెంబర్ 502, శ్రీ సత్యసాయి కమల సనా దేవరావ్ నిలయం, 5వ లైన్, దేవపురం, గుంటూరు -6, గుంటూరు జిల్లా, గుంటూరు **(D.M.C) (J.D.R No 7)**
6) గారపాటి భారతి W/o లేటు సమర్ కుమార్, గుంటూరు -1, C/o వసంత ఆటోమొబైల్స్, పాత బస్టాండ్ ఎదురు, గుంటూరు- 6, గుంటూరు జిల్లా... **(J.D.R No 8)**

పై నెంబరున దాఖలు కాబడిన **E.P** ద్వారా డిక్రీ బాకీ మీ నుండి రాబట్టుటకు దాఖలు చేయబడిన కేసులో చనిపోయిన రెండవ **J.D.R** కు **J.D.R No-7**ను లీగల్ హైర్‌గా, చనిపోయిన మూడవ **J.D.R** కి **J.D.R No- 8**ను లీగల్ హైర్ గా సెక్షన్ **50 C.P.C** ప్రకారం చేర్చమని కోరుచూ, ఆ దరిమిలా **E.P** షెడ్యూల్ ఆస్తిని టెస్ట్ జరిపించి ఆ తదుపరి ఆర్డర్ 21 రూల్ 64 మరియు **66 C.P.C** ప్రకారం వేలం వగైరా చర్యలు జరిపించి **D.H.R** యొక్క డిక్రీబాకీని వసూలు చేసి ఇప్పించ వలసినదిగా కోరబడిన పై కేసు నందు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు ద్వారా నోటీసులు పంపిన నూ తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది 05-08-2024 ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపు వలయును. లేనియెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయ డమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి
23-7-2024

పంచాగ్నుల రమేష్
అద్వకేట్, అద్దంకి,
బాపట్ల జిల్లా,
సెల్ నెం : 99487 88290

పురపాలక సంఘ కార్యాలయము, తెనాలి

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఒ.సి.నెం.87/2022/ఎ1. **తేది. 24-07-2024.**

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించిన బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది 02-08-2024 శుక్రవారము ఉదయం గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరుగారిచే గాని వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ. నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	ప్రారంభ ధరావత్తు (రూ)	దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ
1	మాధవ పెద్ది వెంకటరామయ్య మునిసిపల్ షాపులు-షాపు నెం.4,5	10,000/-	1,00,000/-
2	రావి రవీంద్రనాథ్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్- షాపు నెం.9	10,000/-	1,00,000/-
3	శ్రీమతి ఇందిరాగాంధీ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపు నెం.7	10,000/-	1,00,000/-
4	డాక్టర్ శ్రీమతి గోగినేని ఉమా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్-షాపు నెం.1	10,000/-	1,00,000/-
5	డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్- షాపు నెం.27	10,000/-	1,00,000/-
6	అయితానగర్ చేపలచెరువు	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధ్రువపత్రములు ముందుగా దాఖలుచేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొన వచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం॥ కమీషనరు
తెనాలి పురపాలక సంఘము

నిండా మునిగిన వరి పొలాలు

మంత్రి లోకేష్‌కు రైతుల విజ్ఞప్తి - స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల :మండలంలోని పెద్ద కొండూరు వీర్లపాలెం గ్రామాల పరిధిలోని వరిచేలు ఇటీవల కురిసిన వర్షాలకు మోకాళ్ళ లోతు నీటిలో నిండా మునిగి ఉన్నాయి. రైతులు మంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. దీనితో బుధవారం తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ వెంకటేశ్వరరావు జల వనరుల శాఖ అధికారులు డ్రైనేజ్ అధికారులు పెద్ద కొండూరు గ్రామానికి వచ్చి పంట పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు ఆళ్ల మోహన్ రెడ్డి అధికారులకు పరిస్థితిని వివరించారు ప్రతి సంవత్సరం వర్షాలకు పంట మునిగి నష్టపోతున్నామని ల్యాండ్ ఎక్కువైజేషన్ చేసిన సరే శాశ్వత పరిష్కారం చూపోల్సిందిగా కోరారు. అధికారులు ఒక్క కాలువ మాత్రమే చూపుతున్నారని వర్షాలు కురిసినప్పుడు ఆ కాలువ సకాలంలో నీటిని బయటకు పంపించే సామర్థ్యం లేదని తెలిపారు. చిన్నపాటి వర్షాలకే చేలు ముంగిపోతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. స్పందించిన అధికారులు డ్రైనేజ్ కాలువకు అడ్డంకులు ఉంటే తొలగించి వెంటనే నీటికి బయటకు పోయే మార్గం చూడాలని అధికారులు సిబ్బందిని కోరారు. అడ్డంకిగా ఉన్న ఒక రైతుకు చెందిన 15 సెంట్లు పొలం కొనుగోలు చేసి డ్రైనేజీ ప్రధాన కాలువకు అనుసంధానం చేసి పంట పొలాలలో ని మురికి నీరు బయటకు పంపించేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు రైతులకు హామీని ఇచ్చారు.

పెద్ద కొండూరు గ్రామ సమీపంలో నిండా మునిగిన పంట పొలాలు

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

అవమానాలను ఆయుధంగా మలచుకున్న జాషువా

ప్రజాశక్తి - ఏఎన్‌యు

పుట్టుకనుంచి తాను ఎదుర్కొన్న అవమానాలను ఆయుధంగా మలచుకుని విశ్వకవిగా ఎదిగిన ఆదర్శనీయుడు గుర్రం జాషువా అని యూనివర్సిటీ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య పీజే. రత్నాకర్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీలో గుర్రం జాషువా 53వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్జీవన్‌రామ్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య రత్నాకర్, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎం. త్రిమూర్తిరావు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య రత్నాకర్ మాట్లాడుతూ మన సమాజంలోని అసమానతలు, వివక్షలు, రుగ్మతలపై సమాజానికి అన్ని వర్గాలకు అవగాహన కల్పించి వాటి నిర్మూలనకు సామాన్యులను సైతం సన్నద్ధం చేసేందుకు జాషువా కవిత్వం ఎంతో దోహదం చేసిందన్నారు. పూలే అధ్యయన కేంద్రం ప్రోగ్రామర్ బి. కోటేశ్వరరావు, డాక్టర్ సీహెచ్ ఇజ్రాయేల్, డాక్టర్ ఎస్ రాజశేఖర్, పరిశోధక సంఘ నాయకులు వై. రాజేష్, ఎన్ శాస్త్రి, సీహెచ్ సునీల్, చంద్రబాబు, ఎన్ ఎజ్రా, పలువురు ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - తెనాలి :పట్టణానికి చెందిన గుర్రం జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో కవి కోకిల గుర్రం జాషువా 53వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. సమితి అధ్యక్షులు జె న్యూటన్ అధ్యక్షతన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాషువా విగ్రహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంబించిన జాషువా సాహితీ వేత్తగా ఎదిగారని, 59 ఖండకావ్యాలు, 14 నాటకాలు రచించారన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు జాషువా సాహిత్యం ఎంతగానో దోహదం చేసిందని కొనియాడారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ పొన్నెకంటి జోసఫ్ రత్నాకర్ ఇటీవల బాబు జగజీవన్ రామ్ చైర్ సంచాలకులుగా నియామకం పొందిన సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో పి రవికుమార్, కే రమేష్, వి రత్నం, పి రాజగోపాల్, జి సుబ్బారావు, షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, వై అశోక్ కుమార్, కె సింగయ్య, బి రాజేశ్వరరావు, ఎ మల్లేశ్వరరావు, కె దేవయ్య, ఎస్ మురళీధర్, కె లక్ష్మణరావు, ఎల్ ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :నవయుగ కవికోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహానికి బుధవారం వివిధ దళిత, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ తన కవిత్వం ద్వారా సమాజంలో సామాజిక అసమానతలు రూపుమాపటానికి కృషి చేసిన గుర్రం జాషువా గుంటూరు జిల్లాలో జన్మించటం మనకు గర్వకారణం అన్నారు. గుర్రం జాషువా గ్రంధాలయ భవనం త్వరితగతిన పూర్తి చేయాలని, పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలని, కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాటికొండ నరసింహారావు, నల్లపు నీలాంబరం, బాపట్ల ఏసుబాబు, జి.మనోజ్, డి.బాబురావు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా నివాళి

గుంటూరులో నివాళి అర్పిస్తున్న నాయకులు

జాషువా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు : గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా బుధవారం మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయీస్ (మేడ్) రాష్ట్ర కార్యాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ ఊహా లోకంలో విహరించే కవిత్వాన్ని వాస్తవికతలోకి నడిపించిన మహోన్నత కవి జాషువా అని, ఆధునిక కవులలో ప్రముఖ స్థానం పొందాడన్నారు. కార్యక్రమంలో మేడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శామ్యూల్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎ కొల్లిపర ఆనందరావు, 5వ వార్డు టిడిపి అధ్యక్షులు చిలక వెంకటేశ్వరరావు, నంబూరి భాస్కరరావు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులు

సచివాలయ ఉద్యోగులు నివాళి

ప్రజాశక్తి-గుంటూరు :నవయుగ కవి చక్రవర్తి విశ్వనరుడు గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా స్థానిక ఆనందపేటలోని సుద్దపల్లిడొంక, లూథరన్ సమాధుల తోటలోని జాషువా స్మారక జ్ఞాపిక వద్ద సచివాలయ సిబ్బంది, సాహిత్య అభిమానులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శుల ఉపాధ్యక్షులు గోలి ధనలక్ష్మి, జిల్లా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్యదర్శుల ఉపాధ్యక్షులు కంచె నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ గుడిపూడి రమేష్, రచయిత అనిల్‌కుమార్ దారివేముల, లింగాల అజయ్‌కుమార్, పలకలూరి నటరాజ్, బ్రహ్మం తదితరులు నివాళి అర్పించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : గుర్రం జాషువా సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం జాషువా వర్ధంతి సందర్భంగా 30 మంది వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ముందుగా జాషువా చిత్రపటానికి సేవా సమితి సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ సంఘం సలహాదారు ఎ.గణపతి మాట్లాడుతూ సమాజంలోని సామాజిక రుగ్మతలను తన కలంతో ఎండగట్టారని ప్రశంసించారు. కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటాలు చేసి వివక్ష నిర్మూలనకు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో దర్శనపు సామ్యేలు, తుదిమెళ్ల వెంకటయ్య, సిహెచ్.బుల్లిబాబు, రాము, ఎ.నాగేశ్వరరావు, టి.బాబు, ఎం.సర్వేశ్వరరావు, ద్రాక్షావలి, బాబూరావు, మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి సభ జరిగింది. సభకు ముందుగా గుర్రం జాషువా గారి చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు గారు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మూఢాచారాలతో నిండిన సమాజంలో అనేక అవమానాలను ఎదుర్కొన్నాడన్నారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్ రామారావ్. మండల కమిటీ సభ్యులు అబ్రహం, శ్రవణ్ కుమార్, శామ్యూల్ ప్రభుదాస్, సతీష్ వెంకటేశ్వరమ్మ సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొని జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు.

బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కోతలు దారుణం

ప్రజాశక్తి - తెనాలి

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి భారీగా కోత విధించటం దారుణమని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబిరెడ్డి విమర్శించారు. కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ వ్యవసారంగానికి ప్రోత్సాహకాలు కరువైతే ఉత్పాదకత ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలంటూ రైతులు చేస్తున్న ఆందోళన సైతం కేంద్రం పట్టించుకోలేదన్నారు. పంటల బీమాకు గతేడాదితో పోల్చితే రూ.400 కోట్లు, రైతు రుణాలపై వడ్డీ మాఫీకి రూ.22,600 కోట్లు కోత విధించారన్నారు. కార్పొరేట్ శక్తులను ప్రోత్సహించేందుకు కేంద్రం ఉత్సాహం చూపుతుందన్నారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులనూ పట్టించుకోలేదని, ఈ బడ్జెట్ తో రైతాంగానికి ఏ మాత్రం ప్రయోజనం లేదన్నారు.

కమిషనర్ కు అభినందనలు తెలిపిన వైద్యులు

కమిషనర్‌కు పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇటీవల నూతనంగా నగర కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అలీం భాషా ను బుధవారం నగర పరిధిలోని పలువురు యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీం భాషా కు మెడికల్ ఆఫీసర్లు పూల మొక్క అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నగరంలో ప్రజలు అంటువ్యాధులకు గురికాకుండా సమిష్టిగా కృషి చేద్దామన్నారు. సీజనల్ వ్యాధులపై త్వరలో నగర పరిధిలోని యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, మీరందరూ హాజరు కావాలని ఆయన అన్నారు. ఇందిరా నగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, మార్కండేయ కాలనీ, కాజ, యర్రబాలెం, కుప్పురావు కాలనీ, కుంచనపల్లి యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఎస్.కె ముబీనా, డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగేంద్ర కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

రాజధానికి నిధులు కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్ లో రూ 15 వేల కోట్లు కేటాయించడం పై అమరావతి దళిత బహుజన, రైతు జెఏసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్దండ రాయునిపాలెంలో ప్రధాని మోడీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద మోదీ,చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.హర్షధ్వానాలు చేశారు. కార్యక్రమంలో దళిత బహుజన జెఏసి కన్వీనర్ చిలకా బసవయ్య,రైతు జెఏసి నాయకులు జూజాల చలపతిరావు, షేక్ ఖాసీం బుడే తదితరులు పాల్గొన్నారు.

30న అంబేద్కర్ నాటక ప్రదర్శన

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువన చంద్ర టౌన్ హాలులో ఈనెల 30న సాయంత్రం 6 గంటలకు ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆయన జీవిత చరిత్రను వివరిస్తూ నాటక ప్రదర్శనను ఉంటుందని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి, నాయకులు బి.వెంకటేశ్వర్లు, తిరుమల లక్ష్మి, రంజాన్‌బి, ఆంజనేయులు, వెంకటప్పయ్య పాల్గొన్నారు.

నీటిని పొలాలకు పెడితే చర్యలు

ప్రజాశక్తి - నకరికల్లు

తాగునీటి అవసరాల కోసం చెరువులు నింపుకోవడానికి నాగార్జున సాగర్ కుడికాల్వ ద్వారా నీటిని విడుదల చేసినట్లు తహసిల్దార్ లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని గుంటూరు బ్రాంచ్ కెనాల్, ఇతర కాల్వలపై రైతులు పొలాల కోసం మోటార్ ఇంజన్లు పెట్టి నీటిని తోడకుండా చర్యలు చేపట్టాలని వీఆర్వోలు ఆదేశించారు. ప్రభుత్వం విడుదల చేసిన నీటిని తాగునీరు అవసరాల కోసమే కానీ సాగునీటి అవసరాల కోసం కాదని, నీటిని పక్కదారి పట్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రసవాల సంఖ్యను పెంచాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - యడ్లపాడు

పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్యా అధికారి బి.రవి ఆదేశించారు. యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించిన సిబ్బందితో సమీక్షించారు. ఆరోగ్య సర్వేలు, రికార్డులు నిర్వహణను పరిశీలించారు. పీహెచ్‌సీల్లో మాత్రమే సాధారణ కాన్పులు జరుగుతాయని గ్రామీణ ప్రాంత ప్రజల్ని చైతన్యం చేయాలని సిబ్బందికి చెప్పారు. ఆస్పత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవల్ని అందించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రభాకరరావు, డాక్టర్ భరద్వాజ, సీహెచ్‌వో పున్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

నరసాపురం ఎంపిడిఒ మృతికి సంతాపం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 15న పుట్టినరోజు నాడే అదృశ్యమైన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపిడిఒ వెంకటరమణారావు మృతి పట్ల నరసరావుపేట ఎంపిడిఒ ఆర్.వి.ఎస్ రవికాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద వెంకటరమణారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పరిపాలనాధికారి వుసర్తి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది శ్యాంప్రసాద్, విజయ సుందరదాస్, రజిని, పంచాయతీ కార్యదర్శులు కెవి శివప్రసాద్, శ్రీరామ్, నాని, మస్తాన్‌వలి, రమాదేవి సంతాపం తెలిపారు.



వినుకొండ



సత్తెనపల్లి

చిలకలూరిపేట

దురాచారాలపై విశ్వనరుని అక్షర యుద్ధం

కవిచక్రవర్తి జాషువా వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఘన నివాళులు

ప్రజాశక్తి - వినుకొండ

కవి కోకిల, నవయుక కవి చక్రవర్తి, విశ్వనరుడు గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలేసి జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించారు. ఇందులో భాగంగా వినుకొండలోని మున్సిపల్ కార్యాలయం వద్ద జాషువా విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్పృశ్యతను కవిత్వం ద్వారా పారదోలిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. జాషువా జన్మించిన ప్రాంతంలో మనమంతా పుట్టడం ఎంతో సంతోషకరమన్నారు. గుర్రం జాషువా కళానికేతన్, లైబ్రరీ తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హామీనిచ్చారని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు ఎన్.రామకోటేశ్వరరావు, పి.సైదా రావు, సిద్దయ్య, టిడిపి నాయకులు పి.దాస య్య, డి.కోటేశ్వరరావు, జి.ఈశ్వరయ్య, పి.నరసింహారావు, జి.కోటేశ్వరరావు, నాగ రాజు, జానీబాష, రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

అస్పృశ్యత, అంటరాని తనపై తన కవితా అస్త్రాలను సంధించిన సాహితి యోధుడు, గుర్రం జాషువా అని గుంటూరు మాజీ మేయర్, టిడిపి నాయకులు కన్నా నాగరాజు అన్నారు. స్థానిక గుర్రం జాషువా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాషువా తన చిన్నతనంలో అనుభవించిన అంటరాని తనం, ఇతర సాంఘిక దురాచారాలపై అక్షరాలను ఎక్కుపెట్టారని చెప్పారు. మను ధర్మంపై ఆయన కవితా బాణాలు సంధించారన్నారు. అందుకే ఆయన విశ్వనరుడుగా, కవి కోకిలగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని చెప్పారు. అనంతరం స్థానిక రైల్వే రోడ్డులోని గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాషువా సాహితి సేవా సంస్థ అధ్యక్షులు పి.యిర్మీయా, మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, సంస్థ ఉపాధ్యక్షులు ఎఎన్ఆర్ జక్కం, కార్యదర్శి సురేష్‌బాబు, సహాయ కార్యదర్శి, జాన్‌బాబు, టిడిపి నాయకులు సిహెచ్.శ్రీనివాసరావు, టి.అంబికా, జి.అనీల్, జయకుమార్, ప్రేమాకుమార్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని పలు ప్రాంతాల్లో జాషువాకు నివాళులర్పించారు. సిఆర్ క్లబ్ ఆవరణలో క్లబ్ సభ్యులు గోరంట్ల నారాయణ ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలలేశారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు టి.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో లైబ్రరీ వద్ద ఉన్న జాషువా విగ్రహానికి పూల మాలలేశారు. శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూల మాలలు వేశారు. డాక్టర్ పివి సుబ్బారావు, డాక్టర్ సిహెచ్.విన్సెంట్‌పాల్, డి.బుజ్జిబాబు, విశ్రాంతి డిఇఒ కె.జాషువా, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజబాబు, ఎ.రవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని మహాకవి గుర్రం జాషువా విగ్రహం వద్ద దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసాద్, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు జి.సైదులు యాదవ్ ఇతర సంఘాల నాయకులు కె.జ్యోతి, పి.జార్జి మాట్లాడారు. బి.ఈశ్వరయ్య, ఎన్.దశరథ పాల్గొన్నారు.

త్రిపురాపురం కొండ వద్ద పోలీస్ సిబ్బంది

రంగురాళ్ల కోసం తండోపతండాలుగా

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని త్రిపురాపురం కొండలో రంగు రాళు వెతకడం కోసం జనం తండోపతండాలుగా వస్తున్నారు. ఇది తెలిసిన తహశీల్దార్ లక్ష్మీనారాయణ బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారులను కొండ వద్దకు పంపించి రంగురాళ్లను వెతుకుతున్న సుమారు 300 మందిని అక్కడి నుండి పంపించేశారు. ప్రభుత్వ భూముల్లో రంగురాళ్ల కోసం ఎవరైనా వెతుకులాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిలో రంగు రాళ్ల వెతకడం, తవ్వకాలు జరపడం చట్టరీత్యా నేరమని పేర్కొంటూ కొండ వద్ద బ్యానర్లను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగేంద్రరావు, వీఆర్వో చిన్న మార్క్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సత్తెనపల్లి, బెల్లంకొండ ప్రాంతాల్లోనూ గతేడాది ఇదే విధంగా జనం రంగురాళ్ల కోసం రోజుల తరబడి వెదికారు.

పత్తిలో అంతర పంటలు వేయండి

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని చిరుమామిళ్లలో పత్తి పొలాలను పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళి, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమలకుమారి, ఎడిఎ మస్తనమ్మ బుధవారం పరిశీలించారు. జిల్లా వ్యవసాయాధికారి మురళి మాట్లాడుతూ పత్తిలో అంతర పంటల సాగు ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందని అన్నారు. సాలుకి సాలుకి మధ్య బెండ, గోరు చిక్కుడు, పెసర, సజ్జ, కంది వంటి అంతర పంటలు చేసుకోవాలన్నారు. లింగాకర్షణ బుట్టల ప్రయోజనాలను వివరించారు. అమల కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పంట 20 రోజుల దశలో ఉందని, అరక తొలిన తర్వాత సాళ్ల మధ్య అంతర పంటలు వేసుకొనే ముందు బీజామృతంతో విత్తన శుద్ధి చేయాలని సూచించారు. బీజామృతం తయారీ విధానాన్ని వివరించారు. విత్తన శుద్ధి వల్ల తెలుగుళ్లను నివారించొచ్చని, మొలకశాతం బాగుంటుందని చెప్పారు. కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్, విఎఎలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతి 15 రోజులకోసారి నీటి పరీక్షలు చేయాలి

ప్రజాశక్తి - యడ్లపాడు

నిబంధనలు పాటించకుంటే మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులపై చర్యలు తప్పవని పంచాయతీ అధికారి భాస్కర్‌రెడ్డి హెచ్చరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆయన అధికారులతో సమావేశమయ్యారు. ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న వాటర్ ప్లాంట్ల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. 15 రోజులకు ఒకసారి తాగునీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు చేయాలని ఆదేశించారు. మినరల్‌వాటర్ ప్లాంట్ల యాజమానులు తప్పనిసరిగా నీటిపరీక్షల ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామ కూడళ్లు, రోడ్ల వెంబడి చెత్త కనిపించకూడదని సిబ్బందిని ఆదేశించారు. తాగునీటి, పారిశుధ్య పనులకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సైడు కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టాలని, ఆయా పనులకు సంబంధించిన ఫొటోలు, వివరాలను పిఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని కాల్వల పూడిక తీత పనులను పరిశీలించారు. ఎంపిడిఒ వై.శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వరూధిని, పంచాయతీ కార్యదర్శి శశికళ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంగయ్య

9న గాంధీ విగ్రహం వద్ద నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 9న మంగళగిరి పట్టణంలోని మార్కెట్ సెంటర్లో గల గాంధీ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో సిఐటియు విస్తృత సమావేశం పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ అధ్యక్షత నిర్వహించారు. చంగయ్యతన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రవాణా రంగ కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను తీసుకొచ్చిన చట్టాలను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వాలను మారినప్పుడల్లా స్కీం వర్కర్లపై వేధించే చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సిఐటియు నాయకులు టీ శ్రీరాములు, షేక్ జానీ భాష, కే బుజ్జి బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులుతో మాట్లాడుతున్న ములకా శివసాంబిరెడ్డి

విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వర్షాలు కారణంగా పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయశాఖ ద్వారా విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. బుధవారం తెనాలి మండలంలో ముంపుకు గురైన పొలాల పరిశీలనకు వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లుకు పొలాలు, మురుగుకాల్వలు పరిస్థితిని సాంబిరెడ్డి వివరించారు. ఖరీఫ్ ఆరంభ దశలోనే పంట నష్ట పోయిన కొలకలూరు, హాఫ్ పేట, వెంకటకృష్ణ పురం, నందివెలుగు, తేల ప్రోలు, నేలపాడు రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేసి ఆదుకోవాలని రైతు సంఘం తరపున కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతు కనీసం 95 శాతం సబ్సిడితో విత్తనాలను సరఫరా చేయాలన్నారు. వ్యవసాయాధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 5 శాతం రాయితీతో మాత్రమే విత్తనాలను సరఫరా చేయగలమని తెలిపారు. సొంత పొలంతో పాటు కౌలు పండిస్తున్న రైతుల వివరాలు అలాగే వంద శాతం కౌలు పండిస్తున్న రైతుల వివరాలను సేకరించి జెఎల్జి గ్రూపులు ఏర్పాటు చేయాలని ఆర్బికె సిబ్బందికి సూచించారు. ఒక్కో ఆర్బికె ఉద్యోగి కనీసం 10 గ్రూపులు ఏర్పాటుచేసి వారికి బ్యాంకు రుణాలు వచ్చేలా అధికారులతో సంప్రదింపులు జరపాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్ ఉషారాణి, ఎఓ ప్రేమ సాగర్, రైతులు వెజెండ్ల రోశయ్య, మెహబూబ్ ఖాన్, ఏడుకొండలు తదితరులు పాల్గున్నారు.

ఉచిత ఇసుకపై పెదవి విరుపు

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానంపై సామాన్యులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటి వరకు ఉచిత ఇసుక ప్రజలకు సరిగ్గా అందుబాటులోకి రాలేదు. గత ప్రభుత్వంలో నిల్వ చేసిన ఇసుకను మాత్రమే ప్రస్తుతం సరఫరా చేస్తున్నారు. తెలుగు తమ్ముళ్లు రూ.వెయ్యి కప్పం వసూలు చేస్తున్నారు. ట్రిప్పులు సరిగ్గా పడటంలేదని లారీ ఓనర్లు, డ్రైవర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక లారీ ఇసుక లోడ్ చేసుకుని రీచ్‌ల నుంచి బయటకు రావాలంటే మూడు రోజులు పడుతుందని చెబుతున్నారు. లారీ డ్రైవర్‌కు మూడు రోజులకు జీతం కింద రూ.3 వేలు ఇవ్వాల్సి వస్తుందని, దీంతో బయట లారీ ఇసుక రూ.6 నుంచి 7 వేలకు అమ్ముతున్నారు. ట్రాక్టర్ రూ.2500 నుంచి 3500 ధర పలుకుతుంది. అదికూడా అడిగిన వెంటనే ఇసుక వినియోగదారులకు అందించలేకపోతున్నారు. నూతనంగా అనుమతించిన ఇసుక క్వారీల్లో హద్దులు నిర్ణయించకపోవడంతో కొన్నిచోట్ల యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. సిఎం చంద్రబాబు ఇసుకలో



ఎవరూ తలదూర్చవద్దని చెబుతున్నా కిందస్థాయిలో తెలుగు తమ్ముళ్ల అక్రమాలకు తెర లేపారనే విమర్శలు వినవస్తున్నాయి. ఉచిత ఇసుక విధానం ఫైల్‌పై సిఎం తొలి సంతకం చేశారుగానీ ఇంత వరకు ఆచరణలోకి రాలేదని బిల్డర్లు, ఇళ్ల లబ్దిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బోట్స్ మ్యాన్ సొసైటీలకు కూడా అనుమతిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు దానిపై కూడా సరైన నిర్ణయం తీసుకోలేదని బోటు యజమానులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇసుక విధానంపై స్పష్టమైన విధానాన్ని రూపొందించి ప్రజలకు అందుబాటులోకి ఇసుక తేవాలని కోరుతున్నారు.

త్వరలో వందపడకల సమగ్ర ఆసుపత్రి నిర్మాణం

వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ నూతన కమిటీ ఎన్నిక - మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి మంగళగిరి

వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ మంగళగిరి సమావేశం బుధవారం సాయంత్రం డాక్టర్ వంశీ కృష్ణ ఆసుపత్రి ఆవరణలో ఏ జయరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మిస్తామని మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా 100 పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ మంగళగిరి, ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని సమావేశంలో పలువురు తెలిపారు. అనంతరం వంద పడకల సమగ్ర ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ మంగళగిరి చైర్మన్‌గా డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, కన్వీనర్ గా డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, కో కన్వీనర్ నన్నపనేని నాగేశ్వరావు, ఎం నాగేశ్వరావు, కోశాధికారిగా వివి ప్రసాద్, సభ్యులు చిన్ని తిరుపతయ్య, న్యాయవాది ఎం గోవర్ధన్ రావు, ఎస్ ఎస్ చంగయ్య, దామర్ల రాజు, దామర్ల నాగమణి, డాక్టర్ పి గిరిజ, ఎస్ బాలకృష్ణ, కే సుందరయ్య, వల్లభనేని వాణిలను ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎం రవి, జేవీ రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ ఎం బాలాజీ, ఎస్ గణేష్, ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : ఉండవల్లి ప్రాథమిక పాఠశాలలో 170 మంది విద్యార్థులకు తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్, మారుతి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా నోటుపుస్తకాలు, కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థులకు ఈ కిట్లు అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హామీనిచ్చారు. విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే

బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్య మ న్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ శాంత కుమారి, ఎంఇఓ నాగేశ్వరరావు, లింగంశెట్టి కిషోర్ కుమార్, డి.జ్యోతిబసు, జి.వినయ్, వి.నరేంద్ర, బుచ్చిబాబు, కె.రమేష్, రాజా రమేష్, లీలాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డిఇఒ

విద్యా బోధనకు 'టీచ్ టూల్' ఎంతో ఉపయోగకరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యా శిక్ష సప్తాహ్‌లో భాగంగా తెనాలి కొత్త పేట రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రిడోత్సవాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారిణి శైలజ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం సెయింట్ జాన్స్ పాఠశాలలో జరుగుతున్న టీచ్ టూల్ శిక్షణా శిబిరాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు.

ప్రజాశక్తి- చేబ్రోలు : ప్రణాళిక బద్ధంగా తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులలో పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని డీఈవో పి శైలజ అన్నారు. శేకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. స్పోర్ట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారని మండల విద్యాశాఖ అధికారి ఆర్ సుబ్బారావు వివరాలను తెలిపారు. ఉపాధ్యాయ బృందంతో చర్చించి డిఇఒ పలు సూచనలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల సెక్రెటరీ కెవి బ్రహ్మాం

టిజెపియస్ కళాశాలకు నాక్ బి++ గ్రేడ్

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల టిజెపిఎస్ కాలేజిని సందర్శించిన నాక్ బృందం కళాశాలకు నాక్ బిబీప్లస్, ప్లస్ గ్రేడ్ ప్రకటించిందని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కెవి.బ్రహ్మాం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా భావంతో టిజెపిఎస్ ఏర్పాటు చేయబడిందని, ఈ కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఇప్పుడు ఇప్పడు ఉన్నత స్థితిలో వున్నారన్నారు. ఎవరైనా ప్రతిభ ఉండి,పేద విద్యార్థులు ఉంటే వారికి ఆర్థికసహాయం చేస్తామని చెప్పారు. కళాశాల అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి ఎంతో మందికి విద్యాసేవ చేస్తామని పేర్కొన్నారు. కళాశాలకు నాక్‌గ్రేడ్ దక్కటంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు చెప్పారు. కళాశాల పేరు ప్రఖ్యాతలలో కీలక పాత్ర పోషించిన అందరికీ కళా శాల అధ్యక్షులు శ్యాంసుందర్, యాజమాన్య సభ్యులు అభినందిచారు. కార్యక్రమంలో ట్రెజర్ వి.కృష్ణానంద్, ప్రిన్సిపాల్ ఏబిపి మనోహర్, డాక్టర్.యస్. అనితా దేవి, డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్ కె. శాస్త్రి అధ్యాపకులు పాల్గొన్నారు.

కానుగోలు కోటేశ్వరరావు వితరణ

అంగన్వాడీ స్కూలులో ప్లేట్లు, గ్లాసులు అందజేసిన టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : కుంచనపల్లి గ్రామ టీడీపి అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు తన తండ్రి సాంబ శివరావు 3వ వర్ధంతి సందర్భంగా కుంచనపల్లిలో బుధవారం ఉదయం అంగన్వాడి స్కూల్ బాలలకు 60 భోజనం ప్లేట్లు, గ్లాసులు, స్నాక్స్‌ను కుంచనపల్లి గ్రామ టీడీపీ, జనసేన పార్టీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా అందచేశారు. కార్యక్రమంలో దాశెట్టి అరుణ, పసుపులేటి అశోక్, శేషంశెట్టిశ్రీనివాసరావు, అమ్మిశెట్టి సుధీర్, గడ్డం మురళి కృష్ణ, తోటకూర ప్రవీణ్, బొడ్డు మహీంద్ర, లక్ష్మి, రాజేష్, కానుగోలు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత వేజండ్ల వెంకట సుబ్బారావు

ప్రజాశక్తి - తెనాలి

వ్యవసాయ శాఖలో ఉద్యోగిగా ఉన్నప్పటికీ సామాజిక సేవా దృక్పథంతో వేజెండ్ల వెంకట సుబ్బారావు చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. వెంకట సుబ్బారావు వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణానికి చెందిన వేజండ్ల వెంకటసుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సభలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న విశ్రాంత రెవిన్యూ ఉద్యోగి పిచ్చేశ్వర రావు మాట్లాడుతూ సుబ్బారావు వ్యవసాయ విస్తరణాధికారిగా వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసి అందరి మన్ననలను పొందారని, సుబ్బారావుతో కలసి అచ్చంపేటలో పని చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. ట్రస్టు నిర్వాహకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తన తండ్రి కె యస్ యమ్ హైస్కూలులో సరస్వతి మందిరము, యన్సిఆర్ఎం లో మంచినీటి వసతి, ప్రతిభావంతులకు పారితోషకాలు , పేద విద్యార్థులకు యూనిఫాంలు అందించేవారని తెలిపారు. బి.సి కాలనీలో ఆయన పేరున పురపాలక ప్రాథమిక పాఠశాల భవనం నిర్మించానని తెలిపారు. వేజళ్ల నవ్య రూపొందించిన 'మా స్ఫూర్తి ప్రదాత' బ్రోచర్ ఆవిష్కరించారు. విద్య, సాహితీ, కళా, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్న టి శివ ప్రసాదు, యమ్ . శ్యామ్ ప్రసాదు, కె. శివ రామ కృష్ణ, బెల్లంకొండ వెంకట్, కటకం వెంకట ప్రసాదు, మువ్వా వెంకటేశ్వరరావు, రావి సుబ్బారావును సత్కరించారు. కార్యక్రమంలో శ్రీదేవి, అలపర్తి వెంకటేశ్వరరావు, శివ ప్రసాదు, భాస్కర్, శ్రీనివాసు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఎఎన్ఎంలకు ఎంపిహెచ్ఒలుగా ప్రమోషన్ కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో అర్హత కలిగిన గ్రేడ్-3 ఏఎన్ఎంలకు ఎంపిహెచ్ఎ (ఎఫ్)గా పదోన్నతి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. ఈ మేరకు బుధవారం ఎపిజిఇఎ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ పదోన్నతులకు సంబంధించిన మెరిట్‌లిస్ట్ తయారు చేశామని, మార్గదర్శకాలు రాగానే పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎపిజిఇఎ నాయకులు కరీముల్లా షాఖాదరి, పోతురాజు, రాధాకృష్ణ, కోటా సాహెబ్, వి.పెదరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కందిపుప్పు, బియ్యం విక్రయ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాయితీ బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని స్థానిక మార్కెట్ వద్ద గుంటూరు మాజీ మేయర్, టిడిపి నాయకులు కన్నా నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో వాటి నియంత్రణలో భాగంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వై.రామస్వామి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.మోహన్‌బాబు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని బోయపాలెం సమీపంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. ఆలయం తాళాలు పగలగొట్టి లోపలున్న రెండు గంటలు, హారతి పళ్లెం చోరీకి గురైనట్లు ఆలయ నిర్వాహకులు వడ్డేపల్లి నరసింహారావు తెలిపారు. గతంలోనూ ఇదేవిధంగా జరిగిందని, ప్రస్తుతం చోరీకి గురైన గంటల విలువ రూ.7 వేల వరకు ఉంటుందని, మొత్తంగా రూ.10 వేల సొత్తును చోరీ చేశారని అన్నారు.

కల్తీ మద్యంతో 2 లక్షల మందికిపైగా మృతి : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నాణ్యతలేని కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో విక్రయించి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన వైసిపి రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మందికి పైగా కుటుంబాల్లో చిచ్చు రేపిందని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. అసెంబ్లీలో సిఎం చంద్రబాబు గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణంపై సిఐడి విచారణకు ఆదేశించించటం సంతోషించదగ్గ విషయమన్నారు. వైసిపి హయాంలో మద్యం అక్రమాలకు పాల్పడిన వారి యొక్క బండారం బయట పడుతుందని, మద్యం కుంభకోణంపై జరిగిన అవినీతి అంతా ఇంతా కాదని అన్నారు. ఏ కంపెనీలకైతే అక్రమంగా దోచిపెట్టిందో, ఆ దోపిడీ సొమ్మును ఆ కంపెనీ నుంచి రికవరీ చేయాలన్నారు. టిడిపి హయాంలో ఉన్న 31 మద్యం బ్రాండ్లు రాష్టంలో లేకుండా నాసిరకంగా తయారు చేసిన 2 రకాల మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. వైసిపి హయంలో నాసిరకం మద్యం తాగి 2 లక్షల మంది మృతి చెందగా ఎందరో అనారోగ్యంతో భారిన పడ్డారన్నారు.

తహశీల్దార్ బదిలీ

ప్రజాశక్తి-ఈపూరు : సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేరే జిల్లా నుండి బదిలీపై వచ్చిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేస్తూ నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఈపూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న బి.దిలీప్ కుమార్‌ను ప్రకాశం జిల్లాకు బదిలీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఆర్.వెంకటేశ్వర్లు నాయక్ ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా నియమించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు.

ఆటలతో దేహదారుఢ్యం, స్నేహభావం

ప్రజాశక్తి - యడ్లపాడు

శిక్షా సప్తాహ్‌లో భాగంగా మూడోరోజైన బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. యడ్లపాడు పాఠశాలలో ఆటలైన 7 పెంకులాట, గచ్చకాయల, క్యారమ్స్, తొక్కుడు బిళ్ల, అష్టాచెమ్మా, మొదలైన ఆటలు ఆడించారు. ఎంఇఒ ఎంవి.నాగరత్నం మాట్లాడుతూ ఆటలు ఆడుతూ విద్యార్థులు అనేక విషయాలు నేర్చుకుంటారన్నారు. నలుగురితో ఏవిధంగా మెలగాలో తెలుసుకుంటారని, పరస్పరం సహకరించుకోవడం అలవతుతుందని చెప్పారు. స్నేహభావాన్ని పెంపొందించుకోటానికి ఆటలు ఎంతో ఉపకరిస్తాయన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

శిక్షాసప్తాహ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక కృష్ణారెడ్డి డొంకలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం కె.సుధా మాట్లాడుతూ ఆటల పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. స్నేహభావం, పోటీతత్వం అలవడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.శ్రీనివాసరావు, ఎ.నీలిమ, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా మానవ అక్రమ

అవగాహన కల్పిస్తున్న బాలల సంరక్షణ అధికారులు

రవాణా-1956,బాల్య వివాహ నిరోధక చట్టం-2006, లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం-2012 మండలంలోని ఎ.ముప్పాళ్ల జెడ్‌పి పాఠశాల, ధనలక్ష్మి వ్యాయామ కళాశాల, శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో బుధవారం అవగాహన కల్పించారు. బాలల రక్షణ, సంరక్షణ ప్రాజెక్టు అధికారి బి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహితలోని మహిళలు, బాలలు అత్యాచారానికి గురైతే వాటికి విధించే శిక్షలను సెక్షన్ల వారీగా వివరించారు. సిడిపిఒ బి.అరుణ మాట్లాడుతూ బడి బయట, పని ప్రదేశాల్లో బాలలు ఉండకూడదని, 14 ఏళ్లలోపు బాల, బాలికలు విద్యాలయాలలో ఉండాలని అన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం విధించే శిక్షలను వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం వి.సాంబ నాయక్, ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, శ్రీ విద్యానికేతన్ పాఠశాల నిర్వాహకులు డి.చంద్రశేఖర్, సూపర్వైజర్ కె.చిన్నమ్మాయి, మహిళ శిశు సంరక్షణ కార్యకర్తలు డి.తిరుపతమ్మ, డి.మౌనిక, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ దూరదృష్టి, చంద్రబాబు చొరవతో నిధులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయ సహకారాలు లభిస్తున్నాయని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పి.బాలాజి అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో అమరావతి రాజధానికి రూ.15 వేల కోట్ల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక వాడ నిర్మాణానికి సహాయం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పథకాలకు రూ.2.66 లక్షల కోట్లు ప్రకటించడం, ఆక్వా సాగుకు ప్రోత్సాహం, రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజక్టులు మంజూరు చేస్తామని ప్రకటించడం రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తాయని చెప్పారు. నీరు, విద్యుత్తు, రైల్వే, రహదారుల ప్రాజెక్టులకు దశల వారీగా నిధులు, రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపకరిస్తాయన్నారు. కూటమిలో బిజెపిని చేర్పించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరదృష్టి, సిఎం చంద్రబాబు చొరవతో రాష్ట్రానికి భారీగా నిధుల కేటాయింపు సాధ్యమైందన్నారు.

జనసైనికుల్ని టిడిపి కలుపుకెళ్లాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి పలు విభాగాల కింద నిధులు కేటాయించిందని, పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం పదేళ్లుగా శ్రమించిన ఫలితమే ఈ నిధులని జనసేన పార్టీ నాయకులు ఎన్.ప్రసాదరావు అన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం త్యాగాలు చేశారని, త్యాగాలను గుర్తించి జనసైనికుల్ని టిడిపి కలుపుకెళ్లాలని కోరారు.

సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజాశక్తి - అచ్చంపేట

అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం రూ.15 వేల కోట్లు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ తెలుగు మహిళ గ్రామ అధ్యక్షులు టి.కృష్ణకుమారి ఆధ్వర్యంలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షులు అనుపకళ, ఎం.విజయలక్ష్మి మాట్లాడారు. వై.కృష్ణప్రియ, లక్ష్మీప్రసన్న, టి.ఉదయలక్ష్మి, ఆర్.ప్రసన్న, ఈశ్వరమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ మెడికల్ ఎయిడ్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని అనంతవరంలో ఫ్లోరోసిస్ మెడికల్ ఎయిడ్ కిట్లను వైద్యాధికారి సిరిచందన బుధవారం పంపిణీ చేశారు. నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ ఫ్లోరోసిస్ కార్యక్రమంలో భాగంగా మెడ, నడుము నొప్పి ఉన్నవారికి, నడవలేని వారికి ఫ్లోరోసిస్ మెడికల్ ఎయిడ్ కిట్లయిన వాకింగ్ స్టిక్స్, లంబార్ బెల్ట్‌లు, నెక్‌బెల్టులన ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసినట్లు ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్ తెలిపారు. ఆరు నెలల క్రితం లబ్ధిదారులు ఎంపికకు సర్వే నిర్వహించామన్నారు. కార్య కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు డివి పద్మ, ఫ్రాంక్లిన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

భూగర్భ జలాలను తాగడం వల్ల ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడతారని ఆరోగ్య అధికారులు తెలిపారు. మండలంలోని సందెపూడి, తుర్లపాడు గ్రామాల్లో ఫ్లోరోసిస్ బాధితులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఫ్లోరైడ్ ముప్పు వలన కలిగే నష్టాలను, ఫ్లోరోసిస్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం రెండు గ్రామాల్లోని 80 మందికి నెక్ (మెడ) బెల్టులు-5, లంబార్ (నడుము) బెల్టులు-10, వాకర్లు (నడకకు వాడేస్టాండ్స్)-2, హ్యాండ్‌స్టిక్స్ (ఊతకర్రలు)-63 పంపిణీ చేశారు. కార్యక్రమంలో

పిహెచ్‌సి సూపర్‌వైజర్ వి.రాజశేఖర్, గంగానమ్మ, ఎంఎల్‌హెచ్‌పి సుఖవేణి, ఎఎన్‌ఎం రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహన కల్పించకే ర్యాగింగ్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : ర్యాగింగ్ పెనుభూతం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన కళాశాల యాజమాన్యాలు అటువంటి తీసుకోని కారణంగానే ఎస్ఎస్ఎన్ కాలేజీలో విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని టిఎన్ఎస్ఎఫ్ నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగంటి భార్గవసాయి అన్నారు. ర్యాగింగ్ చట్టాలపై పోలీసులు, న్యాయ వ్యవస్థలు, కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పిస్తే ర్యాగింగ్‌ను తరిమి కొట్టేందుకు అవకాశం ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పరిసరాల శుభ్రతకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణ నెలకొల్పేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి కోరారు. బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా 1వ వార్డులో రామాలయం గుడి బజార్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. డ్రెయినేజీ కాల్వల్లో పూర్తి స్థాయిలో పూడిక తీయాలని, దోమల నివారణకు మలాథియాన్ పిచికారీ చేయాలని, నివాస సముదాయాల్లో గడ్డి మొక్కలు, పిచ్చి మొక్కలు తొలగించాలని, నీటి గుంతలలో ఇసుకపోయించాలని చెప్పారు. మురుగు కాల్వలలో నీరు పారుదల కాకుండా అడ్డంకిగా ఏమైనా ఉంటే టౌన్ ప్లానింగ్ సిబ్బందిని సంప్రదించి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ నాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

మాట్లాడుతున్న డాక్టర్ హెలెన్ నిర్మల, గాయత్రీ దేవి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం సీజనల్ వ్యాధులపై ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె హెలెన్ నిర్మల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎ గాయత్రి దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏఎన్ఎంలు, సిబ్బందికి డెంగీ, డయేరియా, వంటి సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయా ప్రాంతాలను పరిశీలించి కాళీ స్థలాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, యాంటీ లార్వా ను గ్రుడ్డు దశ లోనే నిర్వీర్యం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గాయత్రి దేవి మాట్లాడుతు కలుషిత నీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాదులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పట్టణం లోని పలు హోటల్స్ పరిశీలించి పరిసరాల పరిశుభ్రత పై సూచనలు చేశారు. దానితో పాటు స్టాప్ డయేరియా అవగహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ బాలచంద్రమౌళి, ప్రసన్న, పుష్పలత, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : పారిశుధ్య కార్యక్రమాలను ప్రతిరోజు పిఆర్ వన్ యాప్‌లో అప్లోడ్ చేయాలని డిపిఓ కుసుమ శ్రీదేవి గ్రామ కార్యదర్శులను కోరారు. పంచాయతీరాజ్ కమిషనర్ నుండి ఈ యాప్ కొత్తగా ప్రవేశపెట్టబడినదిని తెలిపారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వర్షాకాలంలో వచ్చే డేంగి మలేరియా వ్యాధలు విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఏ పనిని పెండింగ్ పెట్టొద్దన్నారు. పాఠశాలలో అమలు జరుగుతున్న స్టాప్ డైరీ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు జరిగేటట్లు మరొక కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాలలకు వచ్చే విద్యార్థులందరూ తప్పనిసరిగా మధ్యా హ్నం భోజనం తినేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గ్రామంలో పర్యటించి మురుగు కాలువలను పరిశీలించి పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో బి భార్గవి కార్యాలయ సూపరెంటెండెంట్ డి వీరయ్య వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంబానికి వేలాడుతున్న పరదా

ప్రజాశక్తి-తెనాలి : పట్టణంలోని ఐతానగర్ లింగరావు సెంటర్లో 54/ఎ4 నంబరుగల విద్యుత్ స్తం బానికి ఓ పరదా వేలాడు తుంది. గత రెండు వారా లుగా ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబు తున్నారు. పరిస్థితి ప్రమా దకరం గా ఉన్నప్పటికీ అధికా రులు స్పందించకపోవడం పై విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అది. కారులు స్పందించి ప్రమా దకరంగా ఉన్న పరదాను తొలి గించాలని స్థానికులు కోరారు.

డిఎస్‌సి పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-మంగళగిరి: మిగిలిపోయిన 1998 క్వాలిఫైడ్ టీచర్స్ పోస్టులు ఇవ్వాలని భైరవకోన శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం మంగళగిరి ప్రెస్ క్లబ్‌లో మీడియాతో శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ముఖ్య మంత్రి 5,887 మంది 98 క్వాలిఫైడ్స్ కు ఉద్యోగాలు ఇచ్చామని ప్రకటించి 4072 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. మిగిలిపోయిన ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వికలాంగులైన 1815 మందికి అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని కోరుతూ ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం, వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. న్యాయం చేస్తామని లోకేష్ చెప్పారన్నారు. మాలో ఇప్పటికే కొద్ది మంది చనిపోవడం, వయోపరిమితి దాటిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రకట నలో చేయాలని శ్రీనివాసరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో ఎం విశ్వరూ పాచారి, ఆర్ రామారావు పాల్గొన్నారు.

మన పొన్నూరు బ్లడ్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

యాచకులను అన్నదానం

ప్రజాశక్తి - పొన్నూరు

విజయవాడ వాస్తవ్యులు భీమన అరుణాదేవి 5 వర్ధంతి సందర్భంగా వారి భర్త భీమన సూరిబాబు మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిడుబ్రోలు రైల్వే స్టేషన్ మరియు పలు ప్రదేశాలలోని యాచకులకు నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ విజయవాడకు చెందిన భీమన అరుణాదేవి వర్ధంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా చేయుటకు సహకరించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిలకపాటి సింహాద్రి, పందిటి గోపి భాస్కర్ ,విష్ణుమూలకల సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యంకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

టిజెపిఎస్‌లో అయ్యంకి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్

గ్రంథాలయాలను విద్యార్థులు వినియోగించుకోవాలి

గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్యకు ఘననివాళి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపియస్ కళాశాలలో బుధవారం గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ గ్రంథాలయ ఉద్యమ కారులు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మేజర్ ఏబిపి మనోహర్ మాట్లాడుతూ చిన్నతనం నుండి వెంకట రమణయ్యకి పుస్తక పఠనం అంటే ఎంతో ఆసక్తి అని, అంతే కాకుండా గ్రందాలయాలకు వెళ్లి పుస్తకాలను పరిశీలించడం తనకు ఎంతో ఇష్టమని చెప్పేవారని, గ్రంథాలయాలలోని జ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాలి అన్న మంచి సంకల్పంతో ప్రతి గ్రామంలో గ్రంథాలయ ఉద్యమానికి తీసుకొచ్చారన్నారు. అయ్యంకి దష్టిలో గ్రంథాలయమే ప్రజల విశ్వ విద్యాలయం అని అన్నారు. ప్రతి ఒక్కరు పుస్తకంలో ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకొని అజ్ఞానాన్ని తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ విభాగాదిపతి బి.సాయికళ, అధ్యాపకులు పి. అప్పారావు, సహాయక సిబ్బంది నాగమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

హిందూకళాశాలలో : గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత అని హిందూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక హిందూ కళాశాల గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సభ సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గ్రంథాలయోద్యమాన్ని నడిపి పుస్తకాల విలువను దేశం మొత్తం చాటి చెప్పిన మహనీయుడు అయ్యంకి వెంకటరమణయ్య పంతులని, ఆయన దీక్షాదక్షతలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సభలో గ్రంథాలయ కమిటి కన్వీనర్ సీహెచ్ అరుణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు, బోటనీ లెక్చరర్ కష్ణ, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ పి.వేణుగోపాల్, పోలంరాజు వెంకటరాము, సహాయ గ్రంథ పాలకురాలు శ్రీజ తదితరులు ప్రసంగించారు. తొలుత అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: గ్రంథాలయ ఉద్యమకారుడు అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతి సందర్భంగా పెదనందిపాడు, శాఖా గ్రంథాలయంలో వెంకట రమణయ్య చిత్రపటానికి ఎస్టియు రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వాహకురాలు పి సుభాషిని లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణ జయంతి కార్యక్రమాలను మండల కేంద్రం దుగ్గిరాలలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఇంచార్జ్ బి జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.

పాఠశాలకు రూ.2 లక్షల వితరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని మందడం జెడ్పి హైస్కూల్ అభివద్ధికి రూ 2 లక్షలు ఆర్థిక సాయం అందింది. పాఠశాల పూర్వ విద్యార్థి పాటిబండ్ల సురేష్ (వెంకటపాలెం) తన కుమారుడు సాయిదీప్ జ్ఞాపకార్థం రూ 2 లక్షలు ఆర్థిక సాయం చేశారు.సురేష్ 1982 - 83 లో పాఠశాలలో పదవ తరగతి చదివారు. ఐనవోలుకు చెందిన పాలకాయల గోపాలరావు స్పోర్ట్స్ డ్రెస్ ల కోసం రూ 20 వేలు విరాళం ఇచ్చారు. దాతలకు పాఠశాల హెచ్ ఎం,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే నరేంద్రకు జ్ఞాన శేఖర్ గల్లా శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు జ్ఞాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞాన శేఖర్ గల్లా శుభాకాంక్షలు తెలిపారు. పొన్నూరు నియోజ కవర్గం లోని పేదల అభివృద్ధికి జ్ఞాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని శాసన సభ్యుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. చేబ్రోలు మండల ంలో మౌలిక వసతుల కల్పనకు బడుగు బలహీన వర్గాల అబి వృద్ధికి ప్రభుత్వం నుండి తమ వంతు సహకారం అందించాలని నరేంద్ర కుమార్ ను కోరడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అడ్వకేట్ యం నాగేశ్వరరావు, ఎన్ ముత్తయ్య , శివరామ కృష్ణ పాల్గొన్నారు.

ఎఎన్‌యులో ఫొటోగ్రఫీ పోటీలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జి. అనిత తెలిపారు. గత ఏడాది ప్రారంభించిన ఈ కోర్సు కు అనూహ్యస్పందన లభించిందని ఎక్కువమంది కోర్స్ పట్ల ఆకర్షితుల య్యేందుకు ఇటువంటి ఎన్నోవేటివ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు anuphotography.dip@gmail.com నుంచి ఎంట్రీ ఫారాలను పొందవచ్చునని పేర్కొన్నారు. ఆగస్టు 19 జరిగే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో విజేతలకు అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు ఫోటోగ్రఫీ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మాణిక్యరావు, డాక్టర్ సిహెచ్. విజయభాస్కరరావు, ఈ. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆన్లైన్ టికెట్ రిజర్వేషన్ కౌంటర్ను ప్రారంభిస్తున్న డిపోమేనేజర్

ఆర్టీసీ ఆన్‌లైన్ రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం ఆన్‌లైన్ టికెట్ రిజర్వేషన్ కౌంటర్‌ను డిపో మేనేజర్ మంత్రు నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ కౌంటర్‌ను కరోనా సమయంలో నిలుపుదల చేయడం జరిగిందని,తిరిగి కౌంటర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు రిజర్వేషన్ కౌంటర్ పనిచేస్తుందన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్నంతో పాటు రాష్ట్ర నలుమూలలకు ఇక్కడ నుంచి ఆర్టీసీ బస్సులు రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. ఆర్టీసీ బస్సు రిజర్వేషన్ కోసం మంగళగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు విజయవాడ, గుంటూరు వెళ్ళనవసరం లేదని, ఇకనుంచి స్థానిక బస్ స్టేషన్ లోనే రిజర్వేషన్ చేయించుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డీజీ నాయక్, ఆర్టీసీ సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ప్రమాదవశాత్తు గాయపడిన చిర్రావూరు గ్రామానికి చెందిన జనసేన సభ్యుడు మక్కే గోపి కుటుంబ సభ్యులను బుధవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన తాడేపల్లి మండల పార్టీ నాయకులు కలిసి ప్రమాద బీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యుడైన మక్కే గోపీనాథ్ కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డారని, క్రియాశీలక సభ్యత్వం ఉండటం వల్ల అతరి కుటుంబానికి రూ. 50 వేల చెక్కును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంపిచారన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, నాయకులు సిహెచ్ లాల్చంద్, అంకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ జర్నలిజం విద్యార్థులకు

26న బిబిసి ఛానల్ ప్రత్యేక కార్యక్రమం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రముఖ టెలివిజన్ న్యూస్ ఛానల్ బిబిసి ఈనెల 26న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జర్న లిజం చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి డాక్టర్ జి . అనిత తెలిపారు. బి బి సి కలెక్టివ్ న్యూస్ రూమ్ పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఇప్పటికే ప్రసిద్ధి చెందిందని, దేశీయంగా ఈ కార్యక్రమంలో పలు కార్యకలాపాలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. బీబీసీ 6 భారతీయ భాషలలో తన ప్రసారాలను అందిస్తున్నదని పేర్కొన్నారు. కలెక్టివ్ న్యూస్ రూమ్ పై నిర్వహించే ప్రజెంటేషన్ ద్వారా జర్నలిజం విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు నూతన కంటెంట్‌ను అభివృద్ధి చేసుకునే స్కిల్స్‌ను తెలియ పరచనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంకు బిబిసి ట్రైనింగ్ అండ్ కల్చరల్ హెడ్ ఇక్బాల్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించనుండగా, డిప్యూటీ మేనేజింగ్ ఎడిటర్ శృతి అరోరా, బిబిసి తెలుగు అసిస్టెంట్ ఎడిటర్ అనిల్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని డాక్టర్ అనిత తెలిపారు. మధ్యాహ్నం 2.30 నుంచి 4:30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వారిలోని నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు.

దూర విద్యా కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రొఫెసర్ వెంకటేశ్వర్లును అభినందిస్తున్న విసి తదితరులు

ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం లోని దూరవిద్య కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర్లు, పరీక్షల ఇన్చార్జి కో ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి. రామచంద్రన్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డి నేటర్ డాక్టర్ సుధాకర్ బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం వీరికి శుభా కాంక్షలు తెలియచేశారు. ఆచార్య వెంకటేశ్వర్లకు మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఆచార్య రామచంద్రన్‌కు మాజీ కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి , తాత్కాలిక వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కె. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం లకు ధన్యవాదాలు తెలియజేశారు. దూర విద్యా కేంద్రం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు.

బాలుర వసతి గృహాల చీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రొఫెసర్ మల్లిఖార్జునను అభినందిస్తున్న విసి తదితరులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలోని బాలుర వసతి గృహాల చీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసర్ కె మల్లికార్జున నియమితులయ్యారు. బుధ వారం మల్లిఖార్జునరావుకు ఇంచార్జి వైస్ ఛాన్సలర్ గంగాధరరావు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భ ంగా మల్లికార్జున మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను శక్తివంచ లేకుండా కృషి చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మల్లికార్జునకు శుభా కాంక్షలు తెలియచేశారు.

పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో సంగీత కార్యక్రమం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ పివిఎస్ లక్ష్మీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని గానగంధర్వ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్ లోని మ్యూజిక్ డిపార్టమెంట్ ఆద్వర్యంలో బుధ వారం ఒకరోజు వర్కషాప్ జరిగింది. పాఠ్యాంశాల్లో భాగంగా ఈ వర్కషాప్ ఏర్పాటు చేసినట్టు డిపార్ట్ మెంట్ ఆఫ్ మ్యూజిక్ శాఖాధిపతి డాక్టర్ మంజుల తెలియజేశారు. ఈ వర్క్ షాప్ కు 'ఆంధ్రా యునివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్‌లో గెస్ట్ ఫాకల్టీగా పనిచేస్తున్న డాక్టర్ పి .వి. ఎస్ .లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సంగీతం లోని 22 శృతులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సంగీతం ద్వారా చిన్నతనం నుంచి వృద్ధాప్యం వరకు తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశాలుంటాయన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల్లో సంగీతాన్ని నేర్పించే కళను ప్రోత్సహించా లన్నారు సంగీతంలో మెలకువలు నేర్చుకుంటే అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి .మంజుల, పి. పావని మాట్లాడుతూ పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా ఇలాంటి వర్క్ షాప్‌లు తరచూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు రిసెర్చ్ ఓరియంటెడ్, ఎకడమిక్స్‌కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాపుకు పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ డీన్ డాక్టర్ జి.అనిత, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జేసీగా బాధ్యతలు చేపట్టిన భార్గవ్‌తేజ

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టర్‌కు బొకే అందచేస్తున్న జేసీ భార్గవ్‌తేజ

గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్‌గా నియ మితులైన ఎ.భార్గవ్‌తేజ బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేశారు. గతంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్‌గా, కందుకూరులో సబ్ కలెక్టర్‌గా, తూర్పు గోదావరి జిల్ల జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన విషయం విదితమే. ఈ సందర్భంగా జేసీ పాత్రికేయులతో మాట్లా డుతూ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగుల తోడ్పాటుతో విధులు నిర్వహిస్తానని, ప్రభుత్వ ప్రాధ్యానత పథకాల లబ్ధిని ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన జేసీ భార్గవ్‌తేజకు తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఆర్‌విఆర్‌లో అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో షార్ డైరెక్టర్ రాజరాజన్

ప్రజాశక్తి-గుంటూరు

స్పేస్ ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న రాజరాజన్, తదితరులు

ప్రపంచ దేశాల్లో భారత్‌ను శక్తివంతమైన దేశంగా నిలపటమే లక్ష్యంగా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని షార్ సైంటిస్ట్ అండ్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ అన్నారు. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజిలో ఇస్రో, షార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న తొలి జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో రెండ్రోజులపాటు నిర్వహించనున్న స్పేస్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రాజరాజన్ మాట్లాడుతూ చంద్రయాన్-3 సంక్లిష్టమైన ఓ ప్రయోగాన్ని భారత్ సుసాధ్యం చేసి చూపిందని, ఇది భవిష్యత్‌లో చేసే ప్రయోగాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. గగన్‌యాన్, చంద్రయాన్-4 అంతరిక్ష ప్రయోగాల విజయమే తమ ముందున్న లక్ష్యమని చెప్పారు. అంతరిక్ష పరిశోధనా ప్రయోగాల్లో ప్రపంచ దేశాల్లో భారత్ 4వ స్థానంలో 2023 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రం నిర్మాణం దిశగా ఇస్రో అడుగులు ముందుకు వేస్తుంద న్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన శాటిలైట్స్ తయారు చేసే స్థాయికి ఎదగాలని, భవిష్యత్‌లో విజయ వంతంగా సురక్షితంగా చంద్రు డిపై కాలుమోపే దిశగా పరిశోధ నల ద్వారా ప్రయత్నాలు జరుగు తున్నా యని చెప్పారు. షార్ డిప్యూటీ డైరెక్టర్ టి.ఎస్.రఘురాం మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని, స్పేస్ టెక్నాలజీని వృద్ధి చేసుకుంటూ విశ్వంలోని ఖనిజ సంపదను వెతికి తీసే పరిశోధనలు జరుగుతున్నాయని చెప్పారు. ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజి ప్రయోగాత్మక పరిశోధనలకు అనువుగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఓటి విభాగం విద్యార్థులు నూతనంగా తయారు చేసిన ఇఎస్‌పి32 కెమెరా బోస్డ్ రోవర్, హోమ్ ఆటోమేషన్ ఉసింగ్ ఇఎస్‌పి8266 మైక్రో కంట్రోలర్,

జిపిఎస్ ట్రాకర్ విత్ ఎస్ఓఎస్ ఫీచర్ ఉసింగ్ సిమ్800ఎల్‌టిటిజిఒ మోడల్ తదితర మోడల్స్‌ను రాజరాజన్, రఘురాం పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీని వాస్, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్లాప్రగడ నాగవెంకట సాయిరామ్‌కు అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. 'ఎక్స్‌పెరమెంటల్ ఇన్వెస్టిగేషన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ లాన్థనమ్ హెక్సా- అల్యూ మినేట్ రీయిన్ఫోర్డ్స్ ఎజెడ్91ఇ మెగ్నీషియం అల్లాయ్ కాంపోజిట్స్' అనే అంశంపై సాయిరామ్ పరిశోధన చేశారు. ఆయనకు అన్నామలై యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జె.ప్రభాకరన్, ఆర్‌విఆర్ ప్రొఫెసర్ డాక్టర్ సి.తారాశశంక గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయిరామ్‌ను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఉన్నత విద్యావకాశాలపై హిందూ ఫార్మసీలో సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో విదేశాలలో ఉన్నత విద్యని అభ్యసించటానికి కావలసిన అర్హతలను, అవకాశాల గురించి ఐడిపి ఎడ్యుకేషన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి సహకారంతో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐడిపి ఎడ్యుకేషన్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ గుంటూరు బ్రాంచ్ మేనేజర్ వి.వెంకట రమేష్, డెస్టినేషన్ మేనేజర్ పి.సాయిచైతన్య మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్యకు ఉన్న అవకాశాలు, దరఖాస్తుకు కావాల్సిన సర్టిఫికెట్లు, వీసా నిబంధనల గురించి వివరించారు. విదేశాల్లో విద్యని అభ్యసించటానికి అక్కడి విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు ఇచ్చే పార్ట్‌టైం జాబ్స్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ జూపూడి రంగరాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ఫార్మ.డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి.వెంకటరమేష్

ఉర్దూ బాలికోన్నత పాఠశాలలో క్రీడా దినోత్సవం

విద్యార్థులను అభినందిస్తున్న ఎపిసి విజయలక్ష్మి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చి నాలుగేళ్లు అయిన సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి బుధవారం స్థానిక చౌత్రా సెంటర్‌లోని ఉర్దూ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాదినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఎపిసి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా శిక్ష సప్తాహ్ దినసరి కార్యక్రమాలలో పాల్గొనటం ఎంతో అభినందనీయం అన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా మంచి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.యండి ఖాసిం, ఫిజికల్ డైరెక్టర్లు సామ్రాజ్యం, రవిశేఖర్‌లు, సమగ్ర శిక్ష జిసిడిఒ సుజాత పాల్గొన్నారు.